రెడ్డికాలనీ : విద్యార్థులు తమ సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం క్రమం తప్పకుండా పుస్తక పఠనం చేయాలని కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం గ్రంథాలయ సమాచార శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో కళాశాల లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య అధ్యక్షతన 51వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయ సలహా సంఘం సభ్యులు, రాజనీతి శాస్త్ర సహా ఆచార్యులు ఎస్ కమలాకర్ విద్యార్థులకు భారత జాతీయ డిజిటల్ గ్రంథాలయం గురించి సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య, వైస్ ప్రిన్సిపాల్ బీ సురేశ్‌బాబు, స్టాఫ్ సెక్రటరీ బీ మురళీధర్, అధ్యాపకులు కమలాకర్, చీపురు భాస్కర్, రాజేశ్‌కుమార్, కారు విజయ్, సీనియర్ విద్యార్థులు సీహెచ్ సునంద, సుష్మ, రాకేశ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చిలువేరు శ్రీరాం, రామారావు, డీ రాజు, సాయికుమార్, మారుమూళ్ల నాగరాజు, గంద్రకోట అనిల్, ఈరు, కవిత, మంజుల, రాధిక పాల్గొన్నారు.



రెడ్డికాలనీ : కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు


Thu, 15 November 2018
https://epaper.ntnews.com/c/33972632

# కేడీసీలో గ్రంథాలయ వారోత్సవాలు

**నవతెలంగాణ-హన్మకొండ**

హన్మకొండలోని కేడీసీ కళాశాలలో 51వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం తప్పకుండా పుస్తక పఠనం చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి పుస్తకాలను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాలను సాధించేందుకు పుస్తకాలు దోహదపడతాయని అన్నారు. గ్రంథాలయ సలహాసంఘం సభ్యులు, రాజనీతిశాస్త్ర సహా ఆచార్యులు ఎస్ కమలాకర్ విద్యార్థులకు భారత జాతీయ డిజిటల్ గ్రంథాలయాలు, వాటి పనితీరుపై వివరించారు. అత్యాధునిక సమాచార, సాంకేతిక నైపుణ్యతను లైబ్రరీ వనరులను కేడీసీ కళాశాల సొంతమని, విద్యార్థులు వాటిని ఉపయోగించుకోవాలని లైబ్రేరియన్ శంకరయ్య తెలిపారు. ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యార్థి జీవితంలో అధిక సమయాన్ని గ్రంథాలయాల్లోనే గడిపేవారని, పుస్తకాలు చదవడం ద్వారానే మనిషి జీవితంలో లక్ష్యాలు మారుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి సురేష్‌బాబు, స్టాఫ్ సెక్రటరీ బి మురళీధర్, గ్రంథాలయ సహాయ సిబ్బంది చీపురు భాస్కర్, రాజేష్ కుమార్, కారు విజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ Thu, 15 November 2018
epaper.navatelangana.com/c/33972673

## 7. One day workshop on “Today’s Reader is a tomorrow’s leader” on 20-11-2018

బుధవారం | నవంబర్ | 21 | 2018 సాక్షి

# జ్ఞానాన్ని మించింది లేదు

**లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జాన్‌బన్నీ**

విద్యారణ్యపురి:

ప్రపంచంలో జ్ఞానాన్ని మించింది ఏదీ లేదని, పుస్తకాలు, పత్రికలు చదువుతూ సామాజిక సేవకు సమయం కేటాయించాలని ఇంటర్నేషనల్ ఆఫ్ లయన్స్ క్లబ్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జాన్‌బన్నీ అన్నారు. హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సమాచార శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 51 జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సెమినార్ హాల్‌లో మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్‌ద్వారా ప్రపంచవ్యాప్తకంగా ఎన్నో రకాల సేవలందిస్తున్నామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ జాన్ బన్నీ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

సమాజ సేవలో సంతృప్తిని వెతుక్కోవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌డాక్టర్ పాము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయానికి మంచి పేరు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేడీసీ లైబ్రేరియన్ శంకరయ్య, గ్రంథాలయ కమిటీ సభ్యులు మురళీధర్, కమలాకర్, లయన్స్ క్లబ్‌బాధ్యులు ఉషామార్తా, అధ్యాపకులు సోమయ్య, డాక్టర్ రాంబాబు, అరుణ, పుష్పలత, వాసుదేవరావు, చీపురు భాస్కర్, రాజేష్‌కుమార్, విజయ్, సాయికుమార్, సురేష్, అనిల్‌యాదవ్ ,తులిసి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Wed, 21 November 2018
epaper.sakshi.com/c/34159579

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**విద్యానగర్, న్యూస్‌టుడే :** హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వారం రోజులపాటు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, పుస్తక ప్రదర్శన, క్విజ్, ఉపన్యాస తదితర పోటీలతోపాటు విస్తృతోపన్యాస కార్యక్రమాల్ని నిర్వహించారు. ఇక చివరి రోజు నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ది ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కొత్తపల్లి జాన్ బన్నీ మాట్లాడుతూ.. ప్రపంచంలో జ్ఞానంతో సమానమైనది ఏది లేదని, విద్యార్థులు దీనిని పెంచుకునేందుకు నిత్యం ప్రయత్నించాలన్నారు. ప్రిన్సిపల్ పాము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తమ కళాశాల గ్రంథాలయం జాతీయ స్థాయిలనే మంచి గుర్తింపు పొందిందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల



మాట్లాడుతున్న జాన్ బన్నీ

లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య, అధ్యాపకులు బి. మురళీధర్, కమాలకర్, సోమయ్య, రాంబాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు వెంకట్‌రెడ్డి, ఉషమార్తా తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

రెడ్డికాలనీ, నవంబర్ 20 : హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ సమాచార శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 51వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ది ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కొత్తపల్లి జాన్ బన్నీ మాట్లాడుతూ ప్రపంచంలో జ్ఞానం, తెలివి, విచక్షణ ఒక మనిషికి మాత్రమే ఉంటుందన్నారు. జ్ఞానాన్ని ప్రతి నిత్యమూ పెంచుకోవటానికి ఉన్న ఏకైక వనరు పుస్తకమని, పుస్తకాలు, పత్రికలు చదువుతూ, తమ సమయంలో కొంత సమాజ సేవకు ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య, గ్రంథాలయ కమిటీ సభ్యులు మురళీధర్, కమలాకర్, అరుణ, పుష్పలత, వాసుదేవరావు, గ్రంథాలయ సహాయకులు చీపురు భాస్కర్, రాజేష్‌కుమార్, కారు విజయ్, కే సాయికుమార్, సురేశ్, అనిల్‌యాదవ్, తులసి తదితరులు పాల్గొన్నారు.



వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతులతో విద్యార్థులు, ప్రిన్సిపాల్

Wed, 21 November 2018
epaper.namasthetelangaana.com/c/34159453

# గ్రంథ పఠనంతో జ్ఞాన సముపార్జన

**• లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొత్తపల్లి జాన్‌బన్నీ**
**• కేజీసీలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు**

నవతెలంగాణ-హన్మకొండ

గ్రంథ పఠనంతోనే జ్ఞాన సముపార్జన సాధ్యమని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జాన్‌బన్నీ తెలిపారు. హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలోని సెమినార్ హాలులో 51వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి జాన్‌బన్నీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో జ్ఞానం, విచక్షణ కేవలం మనిషికి మాత్రమే ఉంటుందని తెలిపారు. జ్ఞానాన్ని పెంచుకునేందుకు నిత్యం కృషి చేయాలని సూచించారు. పుస్తకాల అధ్యయనం ద్వారానే జ్ఞానాన్ని పెంచుకోగలమని స్పష్టం చేశారు. క్లబ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా అనేక రకాలైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పుస్తక పఠనం, సమాజ సేవ ద్వారానే సంతృప్తి లభిస్తుందని చెప్పారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు మాట్లాడారు. కళాశాల గ్రంథాలయం ఇంఫ్లిబినెట్, యూస్ లిస్ట్‌లో ముందుందని తెలిపారు. కళాశాల గ్రంథాలయానికి ప్రత్యేక గుర్తింపు లభించిందని చెప్పారు. గ్రంథాలయ సిబ్బంది అంకితభావంతో పని చేయడం వల్లే సాధ్యమైందని వివరించారు. కళాశాల లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య మాట్లాడుతూ వారం రోజులుగా చేపట్టిన కార్యక్రమాల వివరాలతోపాటు కళాశాల అందిస్తున్న సేవలు, సౌకర్యాల గురించి వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌బన్నీ

అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు క్లబ్ ప్రతినిధులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు మురళీధర్, కమలాకర్, లయన్ వెంకట్‌రెడ్డి, ఉష మార్తా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు సోమయ్య, డాక్టర్ రాంబాబు, సంయుక్త, అరుణ, పుష్పలత, వాసుదేవరావు, గ్రంథాలయ సహాయకులు చీపురు భాస్కర్, రాజేష్‌కుమార్, కారు విజయ్, సాయికుమార్, సురేష్, అనిల్‌యాదవ్, తులసి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ Wed, 21 November 2018
epaper.navatelangana.com/c/34159533

# గ్రంథాయాలతో జ్ఞానం..

● లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జాన్ బన్నీ



బహుమతులు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు


**కేయూ క్యాంపస్, నవంబరు 20:** జ్ఞానాన్ని పెంచుకునేందుకు గ్రంథాయాలు ప్రధాన ఆధారమని ది ఇంటర్నేషనల్ అసోషియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొత్తపల్లి జాన్ బన్నీ అన్నారు. మంగళవారం హన్మకొండ కేడీసీలో 51వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ పల్లెర్ల శంకరయ్య ఆధ్వర్యంలో జరగగా జాన్ బన్నీ హాజరై మాట్లాడారు. విద్యార్థులు పత్రికలు, పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. కేడీసీ గ్రంథాయాలనికి మంచి పేరుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రతిభా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు మురళీధర్, లయన్స్ క్లబ్ వెంకట్‌రెడ్డి, ఉషామూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సోమయ్య, డాక్టర్ రాంబాబు, సంయుక్త, అరుణ, పుష్పలత, వాసుదేవారావు, గ్రంథాలయ సహాయకులు చీపురు భాస్కర్, రాజేశ్‌కుమార్, విజయ్.కె.సాయికుమార్, సురేశ్, అనిల్, తులసి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 21 November 2018
andhrajyothy.epaper-origin.readwhere

**8. A state level program on 'Declamation contest on Patriotism' jointly organized Department of Library and Information Science and NYKS, Warangal on 29-12-2018**

6 నమస్తే తెలంగాణ ఆదివారం 30, డిసెంబర్ 2018- వరంగల్ అర్బన్

# 'యువతను సన్మార్గంలో నడిపించాలి'




బహుమతి ప్రదానం చేస్తున్న నెహ్రూ యువ కేంద్రం నిర్వాహకులు, అధ్యాపకులు

రెడ్డికాలనీ, డిసెంబర్ 29: యువతను సన్మార్గంలో నడిపిస్తే దేశం అన్ని రంగాల్లో ముందుకెళ్తుందని నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ యాన్ఎస్ మనోరంజన్ అన్నారు. శనివారం హన్మకొండ కేడీసీ లైబ్రరీ హాల్‌లో దేశభక్తి–జాతి నిర్మాణం అనే అంశంపై రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన పది జిల్లాల విజేతలకు మనోరంజన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. పోటీల సమన్వయకులుగా కళాశాల సీనియర్ యాన్ ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకరయ్య వ్యవహరించారు. న్యాయనిర్ణేతలుగా కేడీసీ కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కే సత్యనారాయణ, ఆర్ట్స్ కాలేజీ హిందీ అధ్యాపకురాలు డాక్టర్ హెచ్ రమాదేవి, వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకుడు డాక్టర్ పీ వేణుమాధవ్ వ్యవహరించారు. పోటీల అనంతరం బహుమతి ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మనోరంజన్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని యువశక్తి భారత దేశానికి ఉందన్నారు. అనంతరం కార్యక్రమ సమన్వయకుడు పల్లెర్ల శంకరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలు తమ కళాశాలలో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి హైదరాబాద్ జిల్లావాసి ఎం.మైత్రి రూ.25,000 నగదు, గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. అలాగే ద్వితీయ బహుమతి వరంగల్ జిల్లా నుంచి ఎస్.ప్రభుజ్యోత్‌కౌర్ రూ.10,000 నగదు, సిల్వర్‌మెడల్ ప్రశంసాపత్రం పొందారు. తృతీయ బహుమతి ఖమ్మం జిల్లాకు చెందిన షైక్ రియా రూ.5000 నగదు, ప్రశంసాపత్రం పొందారు, పోటీల్లో పది జిల్లాల నుంచి 10 మందికిగాను 9 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్రం సిబ్బంది కే మధుసూదన్, రాష్ట్ర అవార్డు గ్రహీత జట్టి శ్రీకాంత్, మధుసూదన్, పవన్‌కల్యాణ్, మహేశ్, స్వామి, రాహుల్, చీపురు భాస్కర్, రాజేశ్, సింగారపు చంద్రు, జీసీ యాన్ అన్సారీ,తదితరులు పాల్గొన్నారు.

Sun, 30 December 2018
https://epaper.ntnews.com/c/35304519



# ముగిసిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలు

**విద్యానగర్, న్యూస్‌టుడే :** నేటి యువతరం సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ దేశభక్తిని పెంపొందించుకోవాలని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సమన్వయకులు ఎన్ఎస్. మనోరంజన్ అన్నారు. 'దేశభక్తి- జాతి నిర్మాణం' అనే అంశంపై రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలను హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల గ్రంథాలయ భవనంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోరంజన్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ దేశానికి లేని యువ సంపద భారత్ సొంతమన్నారు. ఎంచుకున్న రంగంలో అద్భుతాలు సాధించి క్రమశిక్షణతో ఉండాలని తెలిపారు. ఈ పోటీలో ప్రథమ బహుమతిని హైదరాబాద్‌కు చెందిన ఎం. మైత్రి సాధించి జాతీయ పోటీలకు అర్హత సాధించారు. ఇక ద్వితీయ బహుమతిని హన్మకొండలోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థిని ఎస్. ప్రభుజ్యోత్ కౌర్, తృతీయ బహుమతిని ఖమ్మంకు చెందిన షేక్ రియా గెల్చుకున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన వారికి రూ. 25,000, రూ. 10,000, రూ. 5000 నగదుతోపాటు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకులుగా కేడీసీ ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి పల్లెర్ల శంకరయ్య, న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ ఇ. సత్యనారాయణ, డాక్టర్ హెచ్. రమాదేవి, డాక్టర్ పి. వేణుమాధవ్ వ్యవహరించారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం సిబ్బంది కె. మధుసూదన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న ప్రభుజ్యోత్‌కౌర్

## 9. NSS VOLUNTEER QUALIFIED UGC NET

# జాతీయ అర్హత పరీక్షలో కేడీసీ విద్యార్థి ప్రతిభ



అశోక్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

రెడ్డికాలనీ, జనవరి 09: హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంఏ తెలుగు ఫైనలియర్ చదువుతున్న వేల్పుల అశోక్ న్యూఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జాతీయ పరీక్ష లో ఉత్తీర్ణుడై అసిస్టెంట్ ప్రొఫెసర్‌షిప్‌కు అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అశోక్‌కు ఉజ్వల భవిష్యత్ ఉందని కోర్సు మధ్యలోనే జాతీయ అర్హత పరీక్ష నెగ్గడం తన ప్రతిభకు నిదర్శన మన్నారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్, తెలుగు శాఖాధిపతి శాంసన్ ప్రోత్సాహం, అంకితభావంతో బోధించే అధ్యాపకుల సహకారం, కళాశాల గ్రంథాలయ పుస్తక సంపదతో పాటు, ఆధునిక డిజిటల్ లైబ్రరీలో పాత ప్రశ్నపత్రాల సాధనచేసి మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించినట్లు చెప్పారు. అశోక్‌ను తెలుగు డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ శాంసన్, అధ్యాపకులు డాక్టర్ సాయిలు, బాలయ్య, సంపత్‌రెడ్డి, చంద్రకళ, విజయలత, లైబ్రేరియన్ శంకరయ్య ప్రశంసించారు.

Thu, 10 January 2019
https://epaper.ntnews.com/c/35665120
వరంగల్

# నెట్‌లో కేడీసీ విద్యార్థి ప్రతిభ



అశోక్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, తదితరులు

**విద్యానగర్, న్యూస్‌టుడే:** జాతీయ అర్హత పరీక్ష( నెట్)లో హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల విద్యార్థి వేల్పుల అశోక్ అత్యంత ప్రతిభ కనబర్చి అర్హత సాధించాడు. ఎంఏ తెలుగు ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆయన మొదటి ప్రయత్నంలోనే విజయాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రిన్సిపల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు , తెలుగు విభాగం అధ్యాపకులు డి. శ్యాంసన్, సాయిలు, బాలయ్య, సంపత్ రెడ్డి, చంద్రకళ , పీఆర్వో పి. శంకరయ్య తదితరులు బుధవారం అభినందించారు.

## 10. One-day workshop on ‘District Youth Parliament’ on the occasion of NYPF-2019 on 25-1-2019










NIT - II
LLEGE
AL.
difference.
35


elopment
are at the very centre of creating India's future."
Narendra Modi
Prime Minister
Festival 2019
arliament
NATIONAL SERVICE
UNIT
KAKATIYA GO
HANAMK


BE THE VOICE OF NEW INDIA
FIND SOLUTIONS & CONTRIBUTE TO POLICY
Prime Minister
Narendra Modi's
clarion call for youth-led development
National Youth Parliament Festival 2019
District Youth Parliament


BE THE VOICE OF NEW INDIA

# యువత విలువలకు ప్రతిబింబం కావాలి : వీసీ

**నవతెలంగాణ -కేయూ క్యాంపస్**

నేటి యువత ప్రజాస్వామిక మానవీయ విలువలకు ప్రతిబింబంగా నిలవాలని కేయూ వీసీ ఆర్ సాయన్న ఉద్బోధించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. యువత దేశానికి వెన్నుముకలాంటి వారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి దేశాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ యూత్ పార్లమెంట్‌లాంటి ప్రోగ్రాంలో విద్యార్థులు పాల్గొంటే ప్రజాస్వామిక పార్లమెంటరీ విధానంపై అవగాహన ఏర్పడుతోందని తెలిపారు. యువత నేర్చుకునే ప్రతి అంశం రాజకీయ సామాజిక జీవితానికి మార్గదర్శిగా ఉండాలని కోరారు. పిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించిన అధికార యంత్రంగానికి కృతజ్ఞతలు తెలిపారు.. జిల్లా యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి పల్లెర్ల శంకరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు పింగిళి నర్సింహారావు, ప్రముఖ కళాకారుడు వల్లంపట్ల నాగేశ్వర్‌రావు. తదితరులు చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ Sat, 26 Janua
epaper.navate

# CALL TO EMULATE GREAT LEADERS

**Our Bureau**

**Warangal:** Follow the footsteps of leaders who have commitment, Kakatiya University vice-chancellor R Sayanna told the youth, speaking at the District Youth Parliament programme in Hanamkonda on Friday.

"The onus is on youngsters to come up with innovative ideas that change the direction of the country towards unstoppable development," he said. Commitment and discipline is what the youth needs to inculcate, he added.

National Service Scheme (NSS) programme coordinator Sunkari Jyothy explained the importance of the Youth Parliament. "The Youth Parliament provides a platform where students learn about team work, service motto and channeling of their energies," Jyothy said.

In the Youth Parliament programme, as many as 44 youths expressed their voice on different topics. The District Youth Parliament nodal officer Pallerla Shankaraiah said that jury members – Prof Pingali Narasimha Rao, retired police officer Pulla Sanjeev Rao, I&PR publicity officer Srinivas Patel, folk artiste Vallampatla Nageshwar Rao and Koppula Mallesham– have selected the best three performers and they will participate in the State level programme to be held in Kakatiya University on February 7.

Kakatiya Government College principal Dr P Venkateshwarlu, vice-principal Suresh Babu and IQAC convener Ram Bhaskar Raju were among others who were present on the occasion.




**Kakatiya University vice-chancellor R Sayanna addressing the District Youth Parliament programme in Hanamkonda on Friday**

HANS INDIA Sat, 26 January 2019
https://epaper.thehansindia.com/c/36113928

# ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

- కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న
- కేడీసీలో యూత్ పార్లమెంట్ ప్రోగ్రాం




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ సాయన్న

రెడ్డికాలనీ, జనవరి 25: మానవీయ విలువల సంస్కృతికి కట్టుబడే ప్రజాప్రతినిధులకు నేటి యువత ప్రతిబింబం కావాలని కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్ సాయన్న అన్నారు. హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, యూత్ పార్లమెంట్ నోడల్ ఆఫీసర్ పల్లెర్ల శంకరయ్య ఆధ్వర్యంలో శుక్రవారం డిస్ట్రిక్ట్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యుక్తవయసులో యువత దేశ సమస్యలను గుర్తించి, వినూత్న ఆలోచన విధానాల ద్వారా పరిష్కార మార్గాలను కనుగొనాలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలకు యువత కట్టుబడి దేశాభివృద్ధికి దోహదపడాలన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జాతీయ సేవ పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొని యువత నేర్చుకునే ప్రతీ అంశం వారి రాజకీయ, సామాజిక జీవితానికి మార్గదర్శిగా ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ పాము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ప్రోగ్రాం తమకు కేటాయించినందుకు యూనివర్సిటీ అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. డిస్ట్రిక్ట్ యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి పల్లెర్ల శంకరయ్య మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి యువత జ్యూరీ మెంబర్లుగా కేయూ సోషల్ సైన్స్ రిటైర్డ్ ప్రొఫెసర్ పింగళి నర్సింహారావు, రిటైర్డ్ అడిషనల్ జిల్లా పోలీసు అధికారి పుల్ల సంజీవరావు, కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రుత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీనివాస్ పటేల్, ప్రముఖ కళాకారులు వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కొప్పుల మల్లేశం వ్యవహరించారని, మొత్తం 59 మందికిగాను 44 మంది వివిధ అంశాల పట్ల తమ వాయిస్ వినిపించారని పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురిని గుర్తించి ఫిబ్రవరి 7న కేయూలో జరిగే స్టేట్ యూత్ పార్లమెంట్ ప్రోగ్రాం ఎంపికకు మెరిట్ లిస్ట్ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ కార్యాలయానికి పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు, అధ్యాపకులు డాక్టర్ సంజీవయ్య, స్టాఫ్ సెక్రటరీ మురళీధర్, ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ రాంభాస్కర్, రాజు, ప్రోగ్రాం అధికారులు సోమయ్య, డాక్టర్ రాంబాబు, మల్లేశం, కమలాకర్, మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ ప్రభాకర్, సోమానర్సయ్య, రమేశ్, చిన్న, బార్ల బాలయ్య, సంజీవరెడ్డి, నెహ్రూ యువ కేంద్రం సూపరింటెండెంట్ కామని మధుసూదన్, డైట్ ప్రోగ్రాం అధికారి సోమయ్య, వాలంటీర్స్ పవన్, అనిల్, అరుణ్‌రాజ్, నాగరాజు, తిరుపతి, సాయికుమార్, రామారావు, చంద్రు, భాస్కర్, కారు విజయ్ పాల్గొన్నారు.

Sat, 26 January 2019
https://epaper.ntnews.com/c/36113865

# యువత దేశాభివృద్ధికి తోడ్పడాలి

- యూత్ పార్లమెంట్‌లో కేయూ వీసీ ఆర్.సాయన్న




యూత్ పార్లమెంట్ సమావేశంలో మాట్లాడుతున్న కేయూ వీసీ సాయన్న

విద్యారణ్యపురి: రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలకు యువత కట్టుబడి దేశాభివృద్ధికి తోడ్పడాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆర్.సాయన్న అన్నారు. హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్‌లో ఆయన మాట్లాడారు. యువత దేశ, సామాజిక సమస్యలను గుర్తించి వాటికి వినూత్న ఆలోచనలతో పరిష్కార మార్గాలు కనుగొనాలని సూచించారు. కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.జ్యోతి మాట్లాడుతూ యూత్ పార్లమెంట్ లాంటి కార్యక్రమంలో యువత నేర్చుకునే ప్రతి అంశం వారి రాజకీయ, సామాజిక జీవితానికి మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా యూత్ పార్లమెంట్ నోడల్ అధికారి పి.శంకరయ్య మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 59 మంది గాను 44 మంది యువత వివిధ అంశాలపై తమ వాయిస్ వినిపించారని, ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన వారికి వచ్చేనెల 7న కేయూలో జరిగే యూత్‌పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. మెరిట్‌జాబితాను కేయూ ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ కార్యాలయానికి పంపుతామని చెప్పారు. యువత జ్యూరీ మెంబర్లుగా కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ పింగిళి నర్సింహారావు, రిటైర్డ్ అడిషనల్ జిల్లా పోలీస్ అధికారి పుల్ల సంజీవరావు, కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీనివాస్ పటేల్, ప్రముఖ కళాకారులు వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, అధ్యాపకులు కె.మల్లేశం వ్యవహరించారు. కార్యక్రమంలో కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎ.సంజీవయ్య, అధ్యాపకులు డాక్టర్ రాంభాస్కర్, రాజు, సోమయ్య, డాక్టర్ రాంబాబు, మల్లేశం, కమలాకర్, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్, సోమనర్సయ్య, డాక్టర్ రమేష్, డాక్టర్ చిన్న, డాక్టర్ బాలయ్య పాల్గొన్నారు.

సాక్షి
Sat, 26 January 2019
https://epaper.sakshi.com/c/36114098


VOICE OF NEW INDIA
TIONS & CONTRIBUTE TO POLICY
Prime Minister
arendra Modi's
l for youth-led development
t Youth Parliament
Date: 25-01-2019
National
Youth
Parliament
Festival 2019
NATIONAL SERVICE SCHEM
KAKATIYA GOVT. C
HANAMKONDA, W
RABINDR


THE VOICE OF NEW INDIA
D SOLUTIONS & CONTRIBUTE TO POLICY
Prime Minister
Narendra Modi's
rion call for youth-led development
National
Youth
Parliam
Festival 2019






## 11. DISTRICT LEVEL BEST PROGRAMME OFFICER AWARD – 2019

Kakatiya Government College, Hanamkonda NSS Unit – II Programme Officer Sri P. Shankaraiah received **District Level Best NSS Programme Officer Awards** for the year 2018-2019 held at Warangal Police Parade Ground on 26th January, 2019 Republic Day under the category of meritorious Services to the community.



ఈనాడు
E-PAPER

**జిల్లా విద్యా విభాగం :** బి. రాంరెడ్డి (పీజీ హెచ్ఎం-జడ్పీ హెచ్ఎస్, కమలాపూర్), ఎం. నీరజ (ప్రత్యేక అధికారి-కేజీబీవీ, ధర్మసాగర్), బి. సునిత (ప్రిన్సిపల్-టీఎస్ మోడల్ స్కూల్, ఎల్కతుర్తి)

**మైనార్టీ సంక్షేమ శాఖ :** ప్రిన్సిపల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్, విద్యార్థులు (టీఎంఆర్ స్కూల్ బాలికలు-1 భీమారం, వరంగల్)



**జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ :** ఆర్. పరశురాములు (ఆంగ్లం అధ్యాపకుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, హన్మకొండ)

**తెలంగాణ గిరిజన సంక్షేమ విద్యా సంస్థల సంఘం :** డీఎస్. వెంకన్న( ప్రిన్సిపల్), కె. అనిత (జేఎల్ జంతుశాస్త్రం).

**ఎన్ఎస్ఎస్ :** పి. శంకరయ్య (ప్రోగ్రాం అధికారి), ఏ. తిరుపతి( వాలంటరీ)

# ఉత్తమ అధికారిగా పల్లెర్ల శంకరయ్య



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న శంకరయ్య

రెడ్డికాలనీ, జనవరి26: ఉత్తమ అధికారిగా పల్లెర్ల శంకరయ్య అవార్డు అందుకున్నారు. హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి శంకరయ్య ఉత్తమ సేవలందించినందుకు గాను 70వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సీపీ రవీందర్ చేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అనేక సామాజిక, సాంస్కృతిక, అవగాహన కార్యక్రమాలతో పాటు, జాతీయ సమైక్యత, యూత్ పార్లమెంట్, రక్తదానం, ఎన్నికలు, ఎయిడ్స్ నివారణ వంటి పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఉత్తమ అధికారిగా ఎంపికైన శంకరయ్యను కేయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోర్డినేటర్ డాక్టర్ సుంకరి జ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు ఇతర అధ్యాపకులు అభినందించారు.

నమస్తే తెలంగాణ వరంగల్

Sun, 27 January 2019
https://epaper.ntnews.com/c/36138885



## ఉత్తములకు ప్రశంసలు

కలెక్టర్, సీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న ప్రిన్సిపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్, విద్యార్థులు (టీఎంఆర్ స్కూల్), భీమారం



రజిత, మెడికల్ ఆఫీసర్, పీహెచ్‌సీ, ఐనవోలు

కె.వెంకటరమణ, సూపరింటెండెంట్

భాస్కర్, సూపరింటెండెంట్, జెడ్పీ

శ్యాంకుమార్, ఈఓ, భీమదేవరపల్లి

స్వామి, పంచాయతీ సెక్రెటరీ, ఎల్కతుర్తి

మహేశ్వర్, పంచాయతీ సెక్రెటరీ, పీచర

రాంరెడ్డి, పీజీ హెచ్‌ఎం, కమలాపూర్

నీరజ, స్పెషల్ ఆఫీసర్, కేజీబీవీ, ధర్మసాగర్



డి.సుశీల, స్టాఫ్ నర్సు

జి.వెంకటరాజు, సీనియర్ స్టెనో

టి.వినోద్‌కుమార్, ఎలక్ట్రీషియన్

క్రిష్ణవేణి, అసిస్టెంట్ ప్రొఫెసర్

శశిజోష్న, అసిస్టెంట్ ప్రొఫెసర్

ఇక్బాల్ హుస్సేన్, మెప్మా, నక్కలగుట్ట

రాజన్‌బాబు, మేనేజర్, ఆంధ్రాబ్యాంక్

శ్రీలత, కమ్యూనిటీ ఆర్గనైజర్, నక్కలగుట్ట

టి.సదానందం, ఫిషర్‌మెన్

కొండల్‌రెడ్డి, వీఏఎస్, కేశవాపూర్

డి.ఉపేందర్, వీడీఓ, వరంగల్

అజీమ్‌పాషా, జేవీఓ, పెగడపల్లి



సారంగపాణి, ఏఎస్‌ఓ, ఎల్కతుర్తి

వాల్యనాయక్, ఏఆర్, వరంగల్

శంకరయ్య, ప్రోగ్రాం ఆఫీసర్, కేడీసీ

తిరుపతి, వలంటీర్, మాస్టర్జీ డిగ్రీ కాలేజీ

కె.పోలిరెడ్డి, మెడికల్ ఆఫీసర్, రెడ్‌క్రాస్

వెంకటేశ్వర్లు, డయాబెటాలజిస్ట్

శ్రీనివాస్, బ్లెడ్ డోనార్ మోటివేటర్

ఈవీ.శ్రీనివాస్, సోషల్ సర్వీస్

### పశుసంవర్ధక శాఖ శకటానికి ప్రథమ బహుమతి

హన్మకొండ అర్బన్: వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు తమ తమ విభాగాల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పశుసంవర్ధక శాఖ శకటానికి ప్రథమ, వైద్యారోగ్యశాఖ శకటానికి ద్వితీయ, ఆర్టీసీ శకటానికి తృతీయ బహుమతి లభించింది.

సాక్షి వరంగల్ సిటీ

Sun, 27 January 2019
https://epaper.sakshi.com/c/36148706

## 12. PARIKSHA PE CHARCHA

# పరీక్షా పే చర్చ వీక్షించిన విద్యార్థులు

**విద్యానగర్, న్యూస్‌టుడే** : కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ వారితో పరీక్షా పే చర్చ 2.0 (ముఖాముఖీ) కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో బుధవారం మాట్లాడారు. ఈ సందర్భంగా పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా అధిగమించాలో తదితర విషయాలపై మోదీ చర్చించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, అధ్యాపకులు కె.సత్యనారాయణ, గణపతి, శాంసన్, ఇ.సత్యనారాయణ, బీంరావు, సోమన్న, సంజీవయ్య, మురళీధర్, రాంభాస్కర్‌రాజు, పి.శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



మోదీ ముఖాముఖిని వీక్షిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

# ప్రధాని ప్రసంగాన్ని వీక్షించిన కేడీసీ విద్యార్థులు

**కేయూ క్యాంపస్, జనవరి 29:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ న్యూఢిల్లీ నుంచి దేశ వ్యాప్తంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి పరీక్ష ఫర్ చర్చా-2 అనే ప్రత్యేక కార్యక్రమాన్ని హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు వీక్షించారు. భారత ప్రభుత్వ మానవ వనరులశాఖ వారిచే ఏర్పాటుచేసిన కార్యక్రమం ద్వారా ప్రధాని రానున్న పరీక్షలలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమాన్ని ఏలాంటి ఇబ్బందులు లేకుండా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ వలంటీర్లు, యూజీసీ కమిటీ కన్వీనర్ కె.సత్యనారాయణ, సభ్యులు గణపతి, శ్యాంసన్, భీంరావు, సోమన్న, జీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు అలువాల సంజీవయ్య, స్టాఫ్ సెక్రెటరీ మురళీధర్, ఐక్యూఏసీ కన్వీనర్ రాం భాస్కర్ రాజు, పీఆర్వో, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శంకరయ్య, మహ్మద్ అన్సారీ, రమేశ్‌బాబు, మసద్ అహ్మద్ ముహమ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రసంగ వీక్షణంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి Wed, 30 January 2019
https://epaper.andhrajyothy.com/c/3622584

## 13. PARTICIPATE STATE YOUTH PARLIAMENT FESTIVAL - 07-02- 2019






**RAJIV GANDHI NATIONAL INSTITUTE OF YOUTH DEVELOPMENT**

Ministry of Youth Affairs & Sports Government of India
Sriperambudur, Tamilnadu State

**CERTIFICATE OF PARTICIPATION**

*This is to Certify that Mr./Miss/Smt.* P. Shankaraiah
*S/o, D/o, W/o* Sri Narsaiah *has undergone Training of Trainors on youth for Gender Equity from 11-2-2019 to 13-2-2019 at Kakatiya Government Degree College, Hanamkonda, Warangal - TS which was organised by Nehru Yuva Kendra Warangal, Ministry of Youth Affairs and Sports, Government of India*

Training Incharge

N. S. M...
Program Incharge
Dist. Youth Co-ordinator,
NYK-Warangal - T.S.

## 14. SCIE – EDUCATION CONFERENCE

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి

**సొసైటీ ఫర్ చేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి**

**రేపు పింగిళి కళాశాలలో విద్యాసదస్సు**

**వడ్డెపల్లి, ఫిబ్రవరి 22:** ప్రజాస్వామిక, లౌకిక, సమభాగస్వామిక, విద్యాలక్ష్యాల సాధన కోసం తద్వార అసమానత, అణచివేత, పీడనలేని సమాజస్థాపనే తమ సంస్థ లక్ష్యమని సొసైటీ ఫర్ చేంజ్ ఇన్ ఎడ్యుకేషన్(ఎస్‌సీఐఈ) జిల్లా కార్యదర్శి ఎడమ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయనతోపాటు సంస్థ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు డాక్టర్ మార్క శంకర్‌నారాయణ మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తమ సంస్థ నిర్విరామంగా పని చేస్తుందన్నారు. విద్యా, విషయాల్లో నిపుణులచేత స్కూల్, కాలేజ్ ఉపాధ్యాయులకు ఉపన్యాసాలను, అవగాహన సదస్సులను, రౌండ్‌టేబుల్ సమావేశాలను నిర్వహిస్తు వారిని విద్యాపరంగా చైతన్యం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల రేషనలైజేషన్, నో డిటెన్షన్ విధానం, నూతన విద్యావిధానం, డాక్యుమెంట్‌పై చర్చలను, సూచనలను చేసిందన్నారు. స్కూల్ టీచర్లకు ఫిజిక్స్ బోధనలో మెలకువలపై వర్క్‌షాపు నిర్వహిస్తు వారిలో చైతన్యం కల్పిస్తు విద్యా విషయాలపై అవగాహన కల్పిస్తున్నదని అన్నారు.

సొసైటీ ఫర్ చేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ (ఎస్‌సీఐఈ) ఆవిర్భవించి అర్ధశతాబ్ది పూర్తి



మీడియాతో మాట్లాడుతున్న ఎడమ శ్రీనివాస్‌రెడ్డి, మార్క శంకర్‌నారాయణ

చేసుకున్న సందర్భంగా ఈ నెల 24న హన్మకొండ వడ్డెపల్లి పింగిళి మహిళా డిగ్రీ కళాశాల నూతన ఆడిటోరియంలో విద్యాసదస్సును సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఎడమ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రజా ఆకాంక్షలు-తెలంగాణ విద్యాగమనం అనే అంశంపై నిర్వహించే ఈ సదస్సులో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ విజిటింగ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్, సామాజిక మార్పు, విద్య అనే అంశంపై ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యావిభాగం మాజీ డీన్ ప్రొఫెసర్ అనిల్ సద్గోపాల్ ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ కార్యనిర్వాహక కార్యదర్శి బొద్దున మురళీధర్, అండెం మధుసూదన్‌రెడ్డి, పల్లెర్ల శంకరయ్య, మట్టపల్లి సోమయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 23 February 2019
https://epaper.andhrajyothy.com/c/36983817

ఈనాడు
epaper.eenadu.net

# రేపు పింగిళి కళాశాలలో విద్యా సదస్సు

**బాలసముద్రం, న్యూస్‌టుడే :** సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ సంస్థ స్థాపించి ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 24న సాయంత్రం 4గంటలకు వడ్డేపల్లిలోని పింగిళి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యాసదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి ఎడమ శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 జనవరిలో విద్యారంగ సమస్యలను పరిష్కరించే దిశగా సంస్థ స్థాపించామన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో విద్యారంగ సమస్యలపై అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. సదస్సులో 'ప్రజా ఆకాంక్షలు తెలంగాణ విద్యాగమనం' అనే అంశంపై ప్రొఫెసర్ హరగోపాల్, 'సామాజిక మార్పునకు విద్య' అనే అంశంపై ప్రొఫెసర్ అనీల్ సద్గోపాల్ ప్రసంగిస్తారని చెప్పారు. సంస్థ నేతలు బొద్దున మురళీధర్, డాక్టర్ మార్క శంకర్‌నారాయణ, ఆడెం మధుసూదన్ రెడ్డి, పల్లెర్ల శంకరయ్య, మట్టపల్లి సోమయ్య పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న సంఘం నేతలు

Date : 23/02/2019 EditionName : TELANGANA( WARANGAL, WARANGAL WEST ) PageNo : Page 02

# రేపు పింగిళి కళాశాలలో విద్యా సదస్సు




సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి

**నయీంనగర్:** సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అర్ధ దశాబ్ది విద్యాసదస్సును ఈ నెల 24న వడ్డేపల్లిలోని పింగిళి మహిళా డిగ్రీ కళాశాల నూతన ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు ఎస్సీఐఈ కార్యదర్శి ఎడమ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్‌ను 2014 జనవరిలో స్థాపించినట్లు వివరించారు. విద్యారంగంలో సమస్యలు, కారణాలను విశ్లేషించి, ప్రజలను చైతన్యం చేయడం కోసం స్థాపించామని అన్నారు. సదస్సులో వక్తలుగా ప్రొఫెసర్ జి.హరగోపాల్ ప్రజా ఆకాంక్షలు–తెలంగాణ విద్యాగమనం అనే అంశంపై, ప్రొఫెసర్ అనిల్ సద్గోపాల్ సామాజిక మార్పుకు విద్య అనే అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీఐఈ కార్యనిర్వాహక కార్యదర్శి బొడ్డున మురళీధర్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ శంకర్ నారాయణ, మధుసూధన్ రెడ్డి, పల్లెర్ల శంకరయ్య, డిగ్రీ కళాశాల లెక్చరర్ల సంఘం బాధ్యులు మట్టపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సాక్షి వరంగల్ సిటీ
Sat, 23 February 2019
https://epaper.sakshi.com/c/36984076



# సంక్షోభంలో ప్రభుత్వ విద్యా రంగం

**ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ డీన్ ప్రొఫెసర్ అనిల్ సద్గోపాల్**





సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ అనిల్ సద్గోపాల్, ప్రొఫెసర్ హరగోపాల్

**వడ్డెపల్లి, ఫిబ్రవరి 24:** దేశంలో ప్రభుత్వ విద్యా రంగం సంక్షోభంలో కూరుకుపోతోందని ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ డీన్ ప్రొఫెసర్ అనిల్ సద్గోపాల్ అన్నారు. విద్యా రంగం కేవలం 10 నుంచి 15 శాతం ఉన్న దళిత, మధ్య తరగతి వర్గాలకు మాత్రమే అందుతుందని అభిప్రాయపడ్డారు. హన్మకొండ వడ్డెపల్లి ప్రభుత్వ పింగిళి డిగ్రీ, పీజీ కళాశాల నూతన ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం 'సామాజిక మార్పునకు విద్య' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాజ్యాంగం నిర్దేశించిన సమాన విద్యా ప్రాజెక్ట్ ఈ 70ఏళ్లలో దళిత, బహుజన ప్రజలకు అందించడంలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు గ్రాపౌట్ అనే తప్పుడు భావాన్ని ప్రచారం చేస్తూ ప్రజలనే బాధ్యులను చేస్తూ వివిధ డ్రాపౌట్ గణాంకాలను విడుదల చేస్తుందని విమర్శించారు. 70 ఏళ్లలో ఏ ఒక్క విద్యార్థి కూడా డ్రాపౌట్ కాలేదని అన్నారు. రాజ్యమే తన తప్పుడు విధానాలతో 85 శాతం ఉన్న దళిత బహుజన, మైనార్టీ ప్రజలను విద్యకు అన్ని విధాలుగా దూరంగా చేసిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం 5, 8 తరగతుల్లో డిటెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి బహుజనవర్గాలను ఉన్నత విద్య నుంచి దూరం చేసి ఈ వర్గాల ప్రజల పితృస్వామ్య విలువలతో పేరుకుపోయిన కులవృత్తులను ప్రోత్సహించాలని అనిల్ సద్గోపాల్ డిమాండ్ చేశారు. శాశ్వతంగా అతితక్కువ వేతనాలతో తమ కులవృత్తులకే పరిమితమయ్యే విధంగా ఉన్నత విద్యను దూరం చేయడానికే విద్యా విధానాలను తయారుచేస్తున్నారన్నారు. తన జీవిత అనుభవాలతో ఏ విధంగా మాతృభాష ద్వారా విద్యా ప్రశ్నించే తత్వాన్ని పెంపొందిస్తుందో వివరించారు. మహాత్మా పూలే, అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా విద్యా, విధానం దేశంలో కొనసాగాలని పిలుపునిచ్చారు. భారత సమాజ పరివర్తన, పితృస్వామ్య, బ్రహ్మణ కుల విలువలను, ఆచారాలను అంతం చేయకుండా సాధ్యపడదన్నారు.



నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ వెజిటింగ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ 'ప్రజా ఆకాంక్షలు - తెలంగాణ విద్యా గమనం' అనే అంశంపై సుదీర్ఘమైన అంశంపై మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం విద్యా గమనం, తెలంగాణ సమాజంలోని ప్రజా ఆకాంక్షలు స్తంభించే విధంగా ఉన్నాయన్నారు. తెలంగాణ రాజకీయం మనిపులేటివ్ కల్చర్‌ను సంతరించుకుంటుందన్నారు. క్రమక్రమంగా తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు విద్యకు తగ్గిపోవడం, విద్య కోసం, విద్య మీద ప్రభుత్వ పూర్తిస్థాయి నిరాధరణ చూపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తూ సంక్షోభంలో కూరుకుపోయే విధంగా ఉందని దుయ్యబట్టారు. ప్రైవేట్ విద్యలో సైతం సగటు జీతం, ఆదాయం గల వాళ్లు భరించలేనంత కష్టంగా అనే తేడాలతో ఉందన్నారు. విద్యను అమ్మడం అనేది సమాజం అనాగరిక లక్ష్యమన్నారు. విద్యను సమానంగా అందించాలన్నదే నాగరిక లక్ష్యమన్నారు. సదస్సులో సొసైటీ ఫర్ చేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ జిల్లా కార్యదర్శి ఎడమ శ్రీనివాస్‌రెడ్డి, సంస్థ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు డాక్టర్ మార్క శంకర్‌నారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి బొద్దున మురళీధర్, అండెం మధుసూదన్‌రెడ్డి, పల్లెర్ల శంకరయ్య, మట్టపల్లి సోమయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 25 February 2019
https://epaper.andhrajyothy.com/c/37042766



## 15.GWMC 100 HOURS INTERNSHIP

ఈనాడు
epaper.eenadu.net

# స్వచ్ఛభారత్ వృత్త్యాంతర శిక్షణ పూర్తి



ప్రశంసాపత్రాలు పొందిన వలంటీర్లను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

**రెడ్డికాలనీ(హన్మకొండ చౌరస్తా), న్యూస్‌టుడే** : స్వచ్ఛభారత్ మిషన్ ఆఫర్ చేసిన వృత్త్యాంతర శిక్షణ (ఇంటర్న్‌షిప్)లో పాల్గొని చక్కటి అనుభవం గడించడమే కాకుండా స్వచ్ఛతా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేసిన సేవ అనుభవం భావి జీవితంలో ఉపయోగపడుతుందని కాకతీయ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వరంగల్ నగర పాలక సంస్థ పూర్వపు కమిషనర్ గౌతమ్ ఆగస్టు 2018న ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛ వృత్త్యాంతర శిక్షణలో కాకతీయ ప్రభుత్వ కళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్స్ 100 గంటల ప్రోగ్రాం పూర్తి చేశారు. ప్రశంసాపత్రాలు పొందిన ఎం.రామారావు, బోగం తిరుపతి, మారుమూళ్ల నాగరాజు, శశికుమార్‌ను వారికి ప్రోత్సహించిన ప్రోగ్రాం అధికారి పల్లెర్ల శంకరయ్యను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ ఇందిరాదేవి, ఐక్యూఏసీ డైరెక్టర్ రామ్‌భాస్కర్, మురళీధర్ తదితరులు అభినందించారు.

Date : 08/05/2019 EditionName : TELANGANA( WARANGAL, WARANGAL WEST ) PageNo : Page 02

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి

● కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

**కేయూ క్యాంపస్, మే 7:** స్వచ్ఛభరత్ మిషన్ ఆధ్వర్యంలో కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రజలకు మెరుగైన సేవలందించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాము వెంకటేశ్వర్లు అన్నారు. 2018 ఆగస్టులో అప్పటి గ్రేటర్ వరంగల్ కమిషనర్ వీపీ.గౌతమ్ నేతృత్వంలో స్వచ్ఛ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో భాగంగా కేడీసీ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలను వినియోగించుకున్నారు. ఇందులో భాగంగా సామాజిక అంశాలపై కేడీసీ వలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. వీరి సేవలను గుర్తించి మంగళవారం ప్రశంసా పత్రాలు అందించారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మూడు రామారావు, బోగం తిరుపతి, మారుమూళ్ళ నాగరాజు, శశికుమార్‌ను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ పీవో పల్లెర్ల శంకరయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాదేవి, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ రాంభాస్కర్, స్టాఫ్ సెక్రెటరీ బి.మురళీధర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 08 May 2019
https://epaper.andhrajyothy.com/

## వలంటీర్లకు అభినందనలు

**విద్యారణ్యపురి:** స్వచ్ఛభారత్ ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీకళాశాల జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్) వలంటీర్లను ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పామువెంకటేశ్వర్లు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ఆఫర్ చేసిన ఇంటర్న్‌షిప్‌లో పాల్గొని చక్కటి అనుభవంను గడించటమే కాకుండా స్వచ్ఛత కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేసిన సేవ అనుభవం భావి తరాల జీవితాలకు ఉపయోగపడుతుందన్నారు. గ్రేటర్‌వరంగల్ కార్పొరేషన్ పూర్వ కమిషనర్ గౌతమ్ 2018 ఆగస్టులో ప్రారంభించిన స్వచ్ఛ ఇంటర్న్‌షిప్‌లో హన్మకొండ కాకతీయ ప్రభుత్వ కళాశాల జాతీయ సేవాపథకం వలంటీర్లు 100 గంటల ప్రోగ్రాం పూర్తిచేసి ప్రశంసాపత్రాల పొందిన ఎం రామారావు, బి తిరుపతి, ఎం నాగరాజు, శశికుమార్‌లను, వారిని ప్రోత్సహించిన ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి శంకరయ్యను ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పామువెంకటేశ్వరు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాదేవి ,ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ రాంభాస్కరరాజు, స్టాఫ్ సెక్రటరీ బి మురళీధర్‌లు అభినందించారు.

సాక్షి వరంగల్ సిటీ Wed, 08 May 2019
https://epaper.sakshi.com

## 16. Library Orientation Program

DEPARTMENT OF LIBRARY AMD INFORMATION SCIENCE
**KAKATIYA GOVERNMENT COLLEGE, HANAMKONDA, DIST: WARANGAL**

Rc. No. KGC/DLISc/ ORI.2018-19 Date: 25th August, 20

NOTICE

It is to inform all the newly admitted students (i.e. B.A, B. Sc., B. Com.) belong to various Departments of the Kakatiya Government C Hanamkonda, Dist: Warangal that the Department of Library and Information Science is conducting "LIBRAY ORIENTATION PROGRAMME" to fami the Library Resources (Books & Journals) and various services provided by the library. Attendance in the programme is very much important to effective use of Library Services and resources. The time table of the programme is given below.

| Sl. No | Course / Class / Year | Date of Lib Ori Pro / Issue of INFLIBNET – N-List User ID / password | Time | Remar |
|---|---|---|---|---|
| 01 | B. Sc – MPC I Year TM / EM | 29-08-2018 | 2-00 PM | |
| 02 | B. Sc – MPCS I Year TM / EM | 30-08-2018 | 2-00 PM | |
| 03 | B. Sc – BZC I Year TM / EM | 31-08-2018 | 2-00 PM | |
| 04 | B. Sc – MZC I Year TM / EM | 01-09-2018 | 2-00 PM | |
| 05 | B. Com – General / CA/CSS Insurance I Year TM | 04-09-2018 | 11-00 AM | |
| 06 | B. Com – General / CA/CSS Insurance I Year EM | 05-09-2018 | 11-00 AM | |
| 07 | B. A – HEP / HEML / HRM / journalism I Year TM | 06-09-2018 | 11-00 AM | |
| 08 | B. A – HEP / HEML / HRM / journalism I Year EM | 11-09-2018 | 11-00 AM | |
| 09 | M.A / M. Sc / M. Com and others if any | 12-09-2018 | 11-00 AM | |

LIBRARIAN 25/8/18

PRINCIPAL
PRINCIPAL
KAKATIYA GOVT
Hanamkon

Copy to the Hon ble Members, Library Advisory Committee for Information
Copy to the all the Head of the Departments in the college for information and encourage the students to take up proper use of the library

# IBRARY & INFORMATION SCIENCE DEPARTMENT ACTIVITIES 2017-18

## I. Career Guidance & Counselling




## II. National Seminar on 'Innovations in teaching and learning practices in higher education -Role of Library and Information Science for quality enhancement'

### నేడు కేడీసీలో జాతీయ సదస్సు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

విద్యారణ్యపురి: హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో యూజీసీ సహకారంతో జాతీయ సదస్సును ఈనెల 29న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఉన్నత విద్య ఆర్‌జేడీ డాక్టర్ బి.దర్శన్ ప్రారంభిస్తారన్నారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, రాధికా రాణి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొంటారని ఆమె తెలిపారు. సదస్సుకు కన్వీనర్‌గా కేడీసీ లైబ్రేరియన్ శంకరయ్య వ్యవహరిస్తున్నారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపకులు ఆవిష్కరించారు.

సాక్షి
Sat, 29 July 2017
epaper.sakshi.com//c/27755122

KGCLIBSEM2017

# UGC Sponsored Natinal Seminar on

## INNOVATIONS IN TEACHING AND LEARNING PRACTICES IN HIGHER EDUCATION - ROLE OF LIBRARY AND INFORMATION SCIENCE FOR QUALITY ENHANCEMENT

**On 29th July, 2017**

**Organized By**

**DEPARTMENT OF LIBRARY & INFORMATION SCIENCE**

**KAKATIYA GOVERNMENT COLLEGE,**

(Accredited With 'A' Grade By NAAC)

**HANAMKONDA, DIST: WARANGAL**

**In collaboration with**

**TELANGANA STATE LIBRARY ASSOCIATION**

# Key to greater knowledge

## THE SEMINAR WAS ORGANISED IN COLLABORATION WITH TELANGANA STATE LIBRARY ASSOCIATION

WARANGAL URBAN

